# JNTUH students set up free water stalls

DC CORRESPONDENT
HYDERABAD, MARCH 20

With summer temperatures soaring and drinking water in short supply on campus, students at Jawaharlal Nehru Technological University, Hyderabad (JNTUH), have stepped in to provide temporary relief.

The Students' Protection Forum (SPF) has set up two chalivendrams (free drinking water stalls) to help students, staff and visitors stay hydrated.

These stalls have been installed at the university's main entrance and the Spandana Block, ensuring easy access to drinking water. The initiative comes amid growing concerns over the lack of functional drinking water facilities on campus. Many students struggle to find potable water, as several buildings either lack dispensers or have non-functional ones.



SPF sets up two chalivendrams (free drinking water stalls) at JNTUH's main entrance on Thursday.

With rising temperatures and no immediate action from authorities, student leaders took matters into their own hands.

"Summer has just begun, and temperatures are already unbearable. Several buildings have no access to clean drinking water, and many dispensers are either broken or poorly maintained," said N. Rahul, a student involved in the effort.

Durga Prasad, another student leader, pointed out that the issue affects not just students but also faculty, administrative staff and visitors.

"We couldn't wait for authorities to act, so we decided to help in any way we could. Setting up these chalivendrams is a small step, but it makes a big difference to those in need," he said.

While the initiative provides immediate relief, students are demanding long-term solutions. They have urged university authorities to repair defunct drinking water plants, install new dispensers in every building, and ensure regular maintenance to prevent future shortages.

Despite repeated complaints over the years, students said that the university has yet to take concrete action.

They insist that authorities prioritise fixing existing water facilities rather than leaving students and staff to struggle.

## నేడు జేఎన్టీయూహెచ్‌లో అంకుర్ మీట్

[illegible]

## విజయ పాలు, నీళ్లు కొనండి

[illegible]

## జేఎన్టీయూహెచ్‌లో చలివేంద్రాల ఏర్పాటు



కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 20: జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో విద్యార్థుల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు విద్యార్థి సంఘం నేతలు రాహుల్‌నాయక్, దుర్గాప్రసాద్ తెలిపారు. గురువారం జేఎన్టీయూహెచ్ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో వర్సిటీ ప్రధాన ద్వారం, స్పందన బ్లాక్‌ల వద్ద చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవిలో దాహం తక్షణమే తీర్చుకునేందుకు చలివేంద్రాలను ఉపయోగించుకోవాలన్నారు. యూనివర్సిటీలో తాగునీటి ప్లాంట్లను మరమ్మతులు చేయించి ప్రతి బిల్డింగ్‌లో.. ప్రతి ఫ్లోర్‌లో తాగునీటి సదుపాయాన్ని కల్పించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు సాగర్‌నాయక్, నితిన్‌కుమార్, సంతోష్‌కుమార్, భానుప్రకాశ్, హరినాథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ప్రారంభం



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో జేఎన్‌టీయూలో రెండు చోట్ల ఏర్పాటుచేసిన చలివేంద్రాలను గురువారం విద్యార్థులు ప్రారంభించారు. ఫోరం ప్రతినిధులు రాహుల్‌నాయక్, దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు, సిబ్బంది కోసం వీటిని ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఫోరం సభ్యులు జవ్వాది దిలీప్; సాగర్, నితిన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూకు విజయ డెయిరీ పాలు




విజయ మిల్క్ ప్యాకెట్

- టీజీడీడీసీఎఫ్ఎల్ ఎండీ అభ్యర్థనకు వీసీ అంగీకారం

హైదరాబాద్‌సిటీ, మార్చి20 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ క్యాంపస్‌లోని అన్ని విభాగాలు, అనుబంధ కళాశాలలు, వసతిగృహాలకు విజయ తెలంగాణ డెయిరీ నుంచి పాలు, పాల ఉత్పత్తులను తీసుకోవాలని నిర్ణయించారు. వాస్తవానికి రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల రిజిస్ట్రార్లను ఆదేశిస్తూ ప్రభుత్వం గతేడాది జనవరిలోనే ఉత్తర్వులు జారీచేసింది. తాజాగా తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ (టీజీడీడీసీఎఫ్ఎల్) మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి నుంచి అందిన అభ్యర్థనకు జేఎన్‌టీయూ వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వీసీ సూచన మేరకు వర్సిటీలోని అన్ని విభాగాలు, కళాశాలలు, హాస్టళ్లలోనూ విజయడైరీ పాలను, పాల ఉత్పత్తులనే వినియోగించాలని సూచిస్తూ ప్రిన్సిపాల్స్‌కు, డైరెక్టర్లకు వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు గురువారం సర్క్యులర్ జారీచేశారు.

దశాబ్దాలుగా నాణ్యతకు పేరుగాంచిన తెలంగాణ విజయ డెయిరీ బ్రాండ్ కింద పాలు, పాల ఉత్పత్తులను విశ్వవిద్యాలయంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల కోసం కూడా తీసుకోవాలని సర్క్యులర్‌లో పేర్కొన్నారు. విజయ తెలంగాణ డెయిరీ ప్రభుత్వ సంస్థ కనుక ఇకపై టెండర్ ప్రక్రియకు వెళ్లకుండా నేరుగా కొనుగోలు చేయడానికి ఇండెంట్/ఆర్డర్ ఇవ్వాలని సూచించారు.

**అందించే పదార్థాలివీ..**

నాణ్యమైన పాలతో పాటు దూద్ పేడ, మిల్క్‌కేక్, బాసుంది, ఐస్‌క్రీములు, స్టెరిలైజ్డ్ ఫ్లేవర్డ్ మిల్క్, బట్టర్ మిల్క్, లస్సీ, పెరుగు, నెయ్యి, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్

---

## విజయ పాలు వాడనున్న జేఎన్‌టీయూ

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూహెచ్ విజయ ఉత్పత్తులను వాడేందుకు కసరత్తు ప్రారంభించింది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు ఇప్పటికే వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు గురువారం వర్సిటీ క్యాంపస్ కళాశాలతో సహా అనుబంధ కళాశాలలకు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీని ప్రకారం అన్ని వసతిగృహాలు, కళాశాల్లో ఇకమీదట విజయ పాటు, అవసరమైన ఇతర ఉత్పత్తులు, ప్యాకేజ్డ్ తాగునీరు వినియోగించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.